ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 09.05.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు తెలంగాణ, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. బిజేపి నాయకుడు సువేంధు అధికారి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు తమకు 120 సభ్యుల మద్దతు లభించిందని **TVK** అధినేత జోసెఫ్ విజయ్ గవర్నర్ కి తెలియచేశారు.
3. అత్యాధునిక అగ్ని క్షిపణిని మన దేశం పరీక్షార్థం విజయవంతంగా ప్రకటించింది.
4. IPL Cricketలో ఇంకొద్ది సేపట్లో జైపూర్ లో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ తో తలపడుతుంది.

**PM-TELANGANA TOUR**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు తెలంగాణలో సుమారు 1,535 కోట్ల రూపాయల విలువైన కీలక రైల్వే, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు. రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పటిష్టం చేయడానికి రద్దీని తగ్గించడానికి 118 కిలోమీటర్ల కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్ట్, కాజీపేట రైల్ అండర్ రైల్ బైపాస్ ప్రారంభోత్సవంతో సహా పలు కార్యక్రమాల్లో ప్రధానమంత్రి పాల్గొంటారు. సుమారు 1,535 కోట్ల రూపాయల విలువైన ఈ ప్రాజెక్టులలో కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టుకు చెందిన 118 కిలోమీటర్ల పొడవైన వివిధ సెక్షన్లు ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ అత్యంత రద్దీగా ఉండే గ్రాండ్ ట్రంక్ కారిడార్‌లో లైన్ సామర్థ్యాన్ని పెంచుతుంది, దీనివల్ల రైళ్ల వేగవంతమైన రాకపోకల మధ్య రద్దీ తగ్గుతుంది. సమయపాలన మెరుగుపడుతుంది. ఈ ప్రాంతంలో సరుకు రవాణాకు ఊతం లభించనుంది. హైదరాబాద్, బల్లార్షా, విజయవాడ వైపు ఏకకాలంలో రైళ్ల కదలికలను అనుమతించడం ద్వారా

కాజీపేట జంక్షన్ వద్ద రద్దీని తగ్గిస్తుంది. తద్వారా నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా రైళ్ల ఆలస్యాన్ని కూడా తగ్గిస్తుంది. అనంతరం సాయంత్రం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

NSD

**KARNATAKA-PM VISIT:**

రేపు ఒకరోజు పర్యటన నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బెంగళూరుకు రానున్నారు. 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' 45వ వార్షికోత్సవ వేడుకలకు వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ 70వ జన్మదిన వేడుకలకు ఆయన హాజరవుతారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన 'ధ్యాన మందిరం' ధ్యాన శాలను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. HAL విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత, పశ్చిమ బెంగాల్, అస్సాం ఎన్నికలలో బిజెపి సాధించిన విజయానికి గుర్తింపుగా కర్ణాటక రాష్ట్ర బిజెపి నాయకులు ప్రధానమంత్రిని సన్మానిస్తారు.

NSD

**PM GUJARAT VISIT**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుండి రెండు రోజుల పాటు గుజరాత్‌లో పర్యటిస్తారు. తన పర్యటనలో రెండో రోజైన ఎల్లుండి, సోమనాథ్ ఆలయ పునరుద్ధరణ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న 'సోమనాథ్ అమృత్ మహోత్సవం'లో మోదీ పాల్గొంటారని ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. ఈ వేడుకల్లో భాగంగా, ప్రధానమంత్రి పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆయన 'విశేష మహా పూజ'లో పాల్గొన్న అనంతరం, ఆలయ పతాకావిష్కరణ, కుంభాభిషేక క్రతువులను నిర్వహిస్తారు. సోమనాథ్ గొప్ప వారసత్వాన్ని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను చాటిచెప్పే విధంగా ఒక స్మారక స్టాంపును నాణేన్ని విడుదల చేస్తారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి వడోదరను కూడా సందర్శిస్తారు. అక్కడ ఆయన 'సర్దార్‌ధామ్ హాస్టల్'ను ప్రారంభించి ప్రసంగిస్తారు. ఈ ప్రాజెక్టులో వెయ్యి మందికి పైగా బాలురు, బాలికలకు వేర్వేరుగా వసతి సౌకర్యాలతో పాటు సెంట్రల్ డైనింగ్ హాల్, లైబ్రరీ, ఆడిటోరియం వంటి సదుపాయాలు ఉన్నాయి.

NSD

**CAQM - DELHI NCR**:

దేశ రాజధాని ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ (CAQM) నేషనల్ క్యాపిటల్ రీజియన్ (NCR) పరిసర ప్రాంతాలలో ఒక ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌ను నిర్వహించింది. ఈ తనిఖీల్లో ప్రధానంగా రోడ్లపై కనిపిస్తున్న ధూళి స్థాయిలను అంచనా వేయడం నగరంలో రోడ్ల శుభ్రత, ఊడ్చే పనులను సమీక్షించడంపై దృష్టి సారించారు. నోయిడా అథారిటీ పరిధిలోని 46 రోడ్డు మార్గాలను కవర్ చేస్తూ మొత్తం 19 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఈ సమీక్షా చర్యల్లో పాల్గొన్నాయని పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఈ నేపథ్యంలో, మెకనైజ్డ్ స్వీపింగ్, నీటిని చల్లడం, పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను సకాలంలో తొలగించడం ద్వారా ధూళి నివారణ చర్యలను ముమ్మరం చేయాలని కమిషన్ సంబంధిత అధికారులను ఆదేశించింది. వాయు కాలుష్య హాట్‌స్పాట్‌లను గుర్తించడానికి, స్థానిక కాలుష్య కారకాలను తగ్గించడానికి కొనసాగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఢిల్లీ-దేశ రాజధాని అంతటా 'ఆపరేషన్ క్లీన్ ఎయిర్' డ్రైవ్‌లు కొనసాగుతాయని కమిషన్ పునరుద్ఘాటించింది.

NSD

**EVE WB SWEARING IN**:

పశ్చిమ బెంగాల్‌లో తొలి బీజేపీ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తూ, బీజేపీ శాసనసభాపక్ష నేత సువేందు అధికారి ఈరోజు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆర్.ఎన్. రవి ఆయనతో ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రితో పాటు ఐదుగురు కేబినెట్ మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

**బైట్ ... సువేంధు అధికారి**

దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, అశోక్ కీర్తనియా, నిశిత్ ప్రమాణిక్, క్షుదీరామ్ తుడులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మే 13వ తేదీన విధానసభలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర ఎన్డీఏ బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు,

బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీజేపికి కి చెందిన ఇతర ప్రముఖ నాయకులు హాజరయ్యారు. 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 207 స్థానాలను గెలుచుకోగా, గత 15 ఏళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన తృణమూల్ కాంగ్రెస్ 80 స్థానాలకు పరిమితమైంది.

NSD

**EVE TN - GOVT FORMATION**:

తమిళనాడులో సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని TVK రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమకు 120 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని ప్రకటించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 108 స్థానాలను గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించిన తమిళగ వెట్రి కళగం 234 మంది సభ్యులున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన 118 మెజారిటీ మార్కును చేరుకోవాల్సి ఉంది. ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు VCK, IUML పార్టీలు తమకు బేషరతు మద్దతు ప్రకటించాయని టీవీకే పేర్కొంది. చెన్నైలో విలేకరులతో మాట్లాడిన టీవీకే నాయకుడు ఆధవ్ అర్జున... విడుతలై చిరుతైగల్ కచ్చి (VCK) తమ పార్టీకి మద్దతు తెలిపిందని చెప్పారు. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (IUML) కూడా విజయ్ నేతృత్వంలోని పార్టీకి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చింది. రెండు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి గెలుపొందిన విజయ్, ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీనివల్ల టీవీకే బలం 107కి తగ్గుతుంది.

NSD

**AGNI MISSILE**:

ఒడిశాలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ ద్వీపం నుండి MIRV - మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటెడ్ రీ-ఎంట్రీ వెహికల్ వ్యవస్థ కలిగిన అత్యాధునిక అగ్ని క్షిపణి గగనతల పరీక్షను భారత్ నిన్న విజయవంతంగా ప్రయోగించింది. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని సుదూర భౌగోళిక ప్రాంతాలలో విస్తరించి ఉన్న వివిధ లక్ష్యాలను ఛేదించేలా, Multiple payloads ఈ క్షిపణిని పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలియజేసింది. ఎంఐఆర్‌వి సామర్థ్యం కలిగిన అగ్ని క్షిపణిని విజయవంతంగా పరీక్షించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ DRDO, భారత సైన్యం పరిశ్రమ వర్గాలను అభినందించారు.

NSD

**HRC CONDEMNS-PAK**:

పాకిస్తాన్ మానవ హక్కుల మండలి ఈరోజు పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపును తీవ్రంగా ఖండించింది. దీనిని ప్రజలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. పాకిస్తాన్ ప్రభుత్వం పెట్రోల్ ధరను లీటరుకు 14.92 పాకిస్తాన్ రూపాయలు, హై-స్పీడ్ డీజిల్ ధరను లీటరుకు 15 రూపాయల మేర పెంచిన నేపథ్యంలో ఈ విమర్శలు వెలువడ్డాయి. సవరించిన ధరలు ఈరోజు నుండి అమలులోకి వచ్చాయి. దీనితో ప్రస్తుతం పెట్రోల్ ధర లీటరుకు 415 పాకిస్తాన్ రూపాయలకు చేరగా, డీజిల్ ధర కూడా లీటరుకు 415 రూపాయలుగా ఉంది. పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రజలకు ఊరట కల్పించాలని ఈ మానవ హక్కుల సంస్థ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉన్నత వర్గాలు (ఎలైట్ క్లాస్) అనుభవిస్తున్న అనవసరమైన ప్రోత్సాహకాలను తగ్గించాలని కూడా డిమాండ్ చేసింది.

NSD

**WHO HANTAVIRUS SPAIN**:

హంటా వైరస్ వ్యాప్తికి గురై, కానరీ ఐలాండ్స్ వైపు వెళ్తున్న ఒక క్రూయిజ్ షిప్ నుండి 140 మందికి పైగా ప్రయాణికులను  సిబ్బందిని సురక్షితంగా తరలించే ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అధినేత ఈరోజు స్పెయిన్ చేరుకున్నారు. ప్రయాణికులు, సిబ్బంది, ఆరోగ్య నిపుణులు సురక్షితంగా ఓడ దిగేలా పర్యవేక్షించడానికి తాము స్పెయిన్ ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలిసి టెనెరిఫ్ ద్వీపానికి వెళ్తున్నట్లు డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి కారణంగా ఇప్పటి వరకు ముగ్గురు మరణించారు.

NSD

**DAY IPL CRICKET**:

ఐపీఎల్ క్రికెట్‌లో ఈరోజు జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. అంతకుముందు, నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ 8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది.

**PM-TELANGANA TOUR**:

Prime Minister Narendra Modi will dedicate key Railway Infrastructure Projects worth around 1,535 Crore rupees in Telangana tomorrow. Prime minister will participate in several programs including inauguration of 118 km Kazipet-Vijayawada Multi-tracking Project and Kazipet Rail Under Rail Bypass in order to strengthen the capacity and decongest key Rail Routes. Mr. Modi will dedicate to the Nation key railway infrastructure projects worth around 1,535 crore rupees. These include multiple sections of the Kazipet-Vijayawada multi-tracking project covering 118 km. The project will enhance line capacity on the busy Grand Trunk corridor, enabling faster train operations, reducing congestion, improving punctuality and boosting freight traffic across the region. Further, the Kazipet Rail Under Rail Bypass will also be dedicated to the Nation. This strategic project will decongest Kazipet Junction by enabling simultaneous train movements towards Hyderabad, Balharshah and Vijayawada, thereby improving operational efficiency and reducing delays. Later in the evening, PM will address party workers at a public meeting in parade grounds, Secunderabad.<>

**KARNATAKA-PM VISIT:**

Prime Minister Narendra Modi is scheduled to visit Bengaluru tomorrow for a day. He will be attending the 45th anniversary celebration of Art of Living and the 70th birthday of its founder Gurudev Sri Sri Ravi Shankar. The Prime Minister will inaugurate a new Dhyan Mandir meditation hall at the premises. After arriving at the HAL airport, the Prime Minister will be felicitated by Karnataka state BJP leaders for the party's electoral victory in West Bengal and Assam. The leader of the Opposition in Karnataka Legislative Assembly R Ashoka has informed that the Prime Minister will be honoured with Mysuru peta and silk shawl. After which the Prime Minister will address the gathering for 30 minutes before leaving for the Art of Living event.<>

**PM GUJARAT VISIT**:

Prime Minister Narendra Modi will embark on a two-day visit to Gujarat starting tomorrow. The Prime Minister's Office said that during the 2nd day of his visit, Mr Modi will participate in Somnath Amrut Mahotsav, marking the 75th anniversary of the Somnath temple's restoration. As part of the celebrations, the Prime Minister will participate in a series of auspicious religious and cultural events. He will take part in the Vishesh Maha Puja, followed by the Kumbhabhishekam and Dhvajarohan ceremonies, marking

the consecration rituals and hoisting of the temple flag. The Prime Minister will also release a commemorative stamp and coin on the occasion, commemorating the rich legacy and spiritual significance of Somnath.

On his visit, the Prime Minister will also travel to Vadodara, where he will inaugurate the Sardardham Hostel and address the gathering. The project includes hostel facilities for over one thousand boys and girls each, along with amenities like a central dining hall, library and auditorium. The Prime Minister will also visit various facilities at the Sardardham complex, including the reception area, civil amenities, dining area and e-Library during the visit.

**EVE WB SWEARING IN**:

BJP legislature party leader Suvendu Adhikari took oath as the Chief Minister of West Bengal today, heading the first BJP government in the state. Governor RN Ravi administered the oath of office and secrecy to Mr. Adhikari at a grand ceremony held at the Brigade Parade Grounds Kolkata. Five Cabinet Ministers also took oath along with the Chief Minister. The Governor R N Ravi administered the oath of office and secrecy to the Ministers. The Cabinet Ministers are Dilip Ghosh, Agnimitra Paul, Ashok Kirtania, Nisith Pramanik and Kshudiram Tudu. The newly elected MLAs of West Bengal Legislative Assembly will take oath on 13th May at the Bidhansabha. Prime Minister Narendra Modi, Union Home Minister Amit Shah, Defense Minister Rajnath Singh, Chief Ministers of other NDA and BJP ruled states, BJP president Nitin Nabin and other leaders of the Bharatiya Janata Party were present in the swearing in ceremony. BJP has won 207 seats in the 2026 West Bengal 2026 Assembly elections while Trinamool Congress secured 80 seats after ruling the State for 15 years

**CAQM - DELHI NCR**:

The Commission for Air Quality Management (CAQM) conducted a special inspection drive in NCR and Adjoining Areas, focusing on assessment of visible road dust levels and review of road cleaning and sweeping operations in the city. The Ministry of Environment, Forest and Climate Change said that the review operation consisted of a total of 19 flying squad teams, covering 46 road stretches under the jurisdiction of the NOIDA Authority. During the

inspections, 28 instances of high visible road dust and accumulation of construction and demolition (C&D) waste were observed at multiple locations in Noida. The CAQM added that the operation found deficiencies in regular sweeping operations, dust suppression measures and scientific handling and disposal of C&D waste at certain stretches. In this view, the Commission has directed the concerned authorities to intensify dust mitigation measures through regular mechanised sweeping, targeted water sprinkling and timely lifting and disposal of accumulated C&D waste. The NOIDA Authority has also been advised to strengthen monitoring and enforcement mechanisms to prevent unauthorised dumping and ensure sustained compliance with prescribed environmental norms. The Commission further reiterated that Operation Clean Air drives will continue across Delhi-NCR as part of ongoing efforts to identify air pollution hotspots and mitigate localised sources of air pollution.

**EVE TN - GOVT FORMATION**:

In Tamil Nadu, C Joseph Vijay-led TVK has claimed that his party has secured support of 120 MLAs to form a new Government in the State. Tamilaga Vettri Kazhagam (TVK) which emerged as the single largest party after winning 108 seats in the recent assembly polls required the majority mark of 118 in the 234-member Tamil Nadu Assembly to form a new government. The party said, both the VCK and the IUML have extended unconditional support to it for government formation. Talking to reporters in Chennai, TVK leader Adhav Arjuna said, Viduthalai Chiruthaigal Katchi (VCK) has extended support to the party. The Indian Union Muslim League (IUML) has also assured its support to the Vijay-led party. Vijay, who won from two Assembly constituencies, will have to vacate one seat, reducing TVK's strength to 107. The combined strength of the supporting parties, including Congress with five MLAs and CPI, CPI(M), VCK and IUML with two MLAs each, stands at 13.

**AGNI MISSILE**:

India has conducted a successful Flight trial of an Advanced Agni missile with MIRV (Multiple Independently Targeted Re-Entry Vehicle) system from Dr APJ Abdul Kalam Island in Odisha yesterday. In a social media post, the Defence Ministry said that the missile was flight tested with Multiple payloads, targeted to different targets spatially distributed over a large geographical area in the Indian Ocean Region. The Ministry said that Defence Minister Rajnath Singh has complimented DRDO, Indian Army, and Industry

on the successful flight test of Agni Missile with MIRV Capability. Mr Singh stated that this would add an incredible capability to the country's defence preparedness against the growing threat perceptions.

**WHO HANTAVIRUS SPAIN**:

The head of the World Health Organisation reached Spain today to oversee the evacuation of more than 140 passengers and crew members from a cruise ship affected by a hantavirus outbreak and headed to the Canary Islands. WHO Director-General Tedros Adhanom Ghebreyesus said, he would travel to the Spanish island of Tenerife, along with senior Spanish government officials, to supervise the safe disembarkation of passengers, crew members and health experts. The Dutch-flagged cruise ship, MV Hondius, is expected to reach Tenerife in the early hours tomorrow. Tedros said that no one currently on board the ship is showing symptoms of the virus. However, passengers will be kept in isolation. Three people have died in the outbreak so far, while five passengers who had earlier left the ship have tested positive for hantavirus. The United States and the United Kingdom have agreed to send aircraft to evacuate their citizens from the cruise ship. Hantavirus is usually spread through contact with contaminated rodent droppings and is not easily transmitted between humans. However, the Andes virus detected in this outbreak may spread between people in rare cases. Symptoms generally appear between one and eight weeks after exposure.

**DAY IPL CRICKET**:

In IPL Cricket, Rajasthan Royals will face Gujarat Titans at Sawai Mansingh Stadium, Jaipur. The match will start at 7.30 pm. Earlier, Kolkata Knight Riders defeated Delhi Capitals by 8 wickets at the Arun Jaitley Stadium in Delhi last night. Chasing victory target of 143 runs, Kolkata Knight Riders made 147 for the loss off two wickets in 14.2 overs. Finn Allen delivered a jaw-dropping batting masterclass to power Kolkata Knight Riders to a commanding eight-wicket victory over Delhi Capitals.